# Eenadu

## గ్రూప్-1 జనరల్ ఇంగ్లిష్ పేపర్ 24కు వాయిదా

ఈనాడు, హైదరాబాద్: 2011 గ్రూప్-1 మెయిన్స్ పునఃపరీక్షలోని జనరల్ ఇంగ్లిష్ పేపర్‌ను ఈ నెల 24కు వాయిదా వేస్తున్నట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. 13న బక్రీద్‌ను దృష్టిలో ఉంచుకొని ఈ మార్పు చేశామని కమిషన్ కార్యదర్శి పార్వతి సుబ్రమణ్యాన్ తెలిపారు. పరీక్షలను తెలంగాణలో ఒక్క హైదరాబాద్ కేంద్రంలో మాత్రమే నిర్వహిస్తున్నామన్నారు. జనరల్ ఇంగ్లిష్ పేపర్ తప్పిస్తే మిగిలినవాటిని ఆంగ్లంలో లేదా తెలుగులో లేదా ఉర్దూలో (మూడింటిలో ఏదైనా ఓ భాషలో) రాసుకోవచ్చు. హాల్‌టికెట్లు బుధవారం అర్ధరాత్రి నుంచి కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి.